# About Correspondent...



"అపారమైన తెలివితేటలూ, అద్వితీయమైన వాదనాపటిమా, అసాధారణమైన పాలనాశైలీ - ఎటువంటి సమస్యనైనా ఇట్టే పరిష్కరించగలిగే నేర్పూ ఆమె సొత్తు !

విద్యార్థులకు తల్లిలా - స్టాఫ్‌కి ఓ అక్కయ్యలా మెదలడం ఆమె ప్రత్యేకత !

పిల్లలూ, స్టాఫూ, యాజమాన్యం, అధికార్లూ, పేరెంట్సూ- ఇలా అందర్నీ అన్ని రకాలుగా కన్విన్స్ చేయగల చాతుర్యం ఆమె సొంతం !

అలాంటి అద్భుతవ్యక్తి దగ్గర పనిచేసే భాగ్యం కొంత కాలంపాటు నాకు కలిగింది. మానవత్వపు మహోన్నత శిఖరం మీద తను - ఆగాధపు అంచుల్లో నేను!

అయినా - నాకు చేయూతనిచ్చి పైకి లాగాలని ఆరాటపడ్డారు ఆమె.

నన్నో ఆల్‌రౌండర్‌ని చేసి, అన్ని సబ్జెక్టుల్నీ నాతో చెప్పించి, అన్నింట్లోనూ నన్ను నిష్ణాతుడ్ని చేసి - నేను డీయస్సీ సాగరాన్ని అవలీలగా ఈదడానికి తోడ్పడ్డారు.

నా విధి నిర్వహణలో ఆమె ఎన్నోసార్లు నన్ను ప్రశంసించారు. ప్రోత్సహించారు. బుజ్జగించారు. హెచ్చరించారు.

విసుగొచ్చి, 'నీ వయస్సు కుర్రాళ్ళు ఈ ప్రొఫెషన్‌కి పనికి రారు... పొమ్మ'న్నారు. ఆ అనడంలో తమ్ముణ్ణి మందలించే అక్కయ్యే కన్పించింది.

నేను ఆ సంస్థనుండి వస్తున్నప్పుడు కళ్ళల్లో నీరు.

రవీంద్రుడన్నట్టు... 'ఆల్‌వర్క్, నో ప్లే' స్థానంలోంచి 'ఆల్ ప్లే, నో వర్క్' స్థానానికి వచ్చినట్లుంది నా స్థితి. ఈ ఉద్యోగంలోకి వచ్చాను.

పాత అలవాటు పోదు. ఏదో సాధించాలనే తపన!

కానీ లక్ష్యపెట్టని పిల్లలు - సహకరించని గ్రామస్తులు- గేలిచేసే కొలీగ్స్ !

ఈ కొలీగ్స్ ధ్యాస... ఎంతసేపూ బెల్లు గురించీ - బిల్లు గురించీనూ. వీళ్ళతో మాట్లాడాలంటే - మాటల్లో 'ఎకానమీ' ఉండాలి. ఎకానమీ గురించే ఎప్పుడూ మాట్లాడాలి. ఎకనామిక్స్ నాకు తెలీదు కాబట్టి వీళ్ళమధ్య ఇమడలేకపోతున్నా. ఒకోసారి దీనికి రిజైన్ చేసి నా మాతృసంస్థకే వెళ్ళాలనిపిస్తుంటుంది!

**- జి.వి. రమణారెడ్డి.**

రచనా కాలం: 1989-90



"అమ్మో ! ప్రభామేడమ్ ! కళ్ళతో ఉరిమి చూశారంటే కాళ్ళలో వణుకు రావలసిందే ! ఆమె అటువైపు వస్తున్నారంటే చాలు... అల్లరి పిల్లలు కిక్కురు మనకుండా ఉండాల్సిందే!"

పిల్లలు చెప్పుకునే ఇలాంటి మాటలు విని ఆమె ఎంత భయంకరంగా ఉంటారో.... పిల్లల్ని ఎంతగా దండిస్తారో అని అనుకునేదాన్ని! కాని అది అబద్ధమనీ, పిల్లల క్రమశిక్షణ విషయంలో మాత్రమే ఆవిడ కఠినంగా వ్యవహరిస్తారనీ, ఆమెను చూశాక తెలుసుకున్నాను.

మా వాడు టెన్త్‌లో వున్నప్పుడు ఒకసారి నేను ఆవిడని కలిసినప్పుడు 'మీ వాడికి ఈ మధ్య చదువుపట్ల శ్రద్ధ తగ్గింది'.... అని చాలా సున్నితంగా చెప్పడం- విద్యార్థుల పట్ల ఆమెకున్న సునిశిత పరిశీలనాదృష్టికి నిదర్శనం.

మా బాబు సెకండ్ క్లాస్ నుండి టెన్త్ వరకూ అక్కడే చదివి, కెమికల్ ఇంజనీరింగ్ ఫ్రీ సీట్‌లో ఉస్మానియాలో చేరాడంటే - అది ఆ క్రమశిక్షణా ఫలితమే!

ఇక సుజాత, వసంతా మేడమ్స్ పేరెంట్స్‌తో హుందాగా, సౌమ్యంగా వ్యవహరిస్తూ తమ పాఠాలతో విద్యార్థులను ఆకట్టుకునేలా చేసుకుంటారు.

ఈ ముగ్గురూ టీచింగ్ పట్ల, టాలెంట్ పోలలో ప్రతి ప్రోగ్రాం పట్ల, డ్రెస్సుల పట్ల, మేకప్ పట్ల, సాహిత్యం పట్ల, నృత్యం పట్ల శ్రద్ధవహిస్తారని వినడం మాత్రమే కాదు.... నేను ప్రత్యక్షంగాచూసి తెలుసుకున్నాను.

అకడమిక్స్‌లో, అడ్మినిస్ట్రేషన్‌లో స్కూలు ఉన్నత స్థానంలో ఉందంటే, ఈనాడీ పాఠశాల పూర్వ విద్యార్థులు అత్యున్నత స్థానాలలో ఉన్నారంటే.... వీరి కృషి ఫలితం కాక మరేమిటి ?

వీరు ముగ్గురూ సంస్థకి మూడు మూలస్థంభాలు! ఒక్కొక్కరిదీ ఒక్కో తీరు ! అయినా..... ముగ్గురి తాపత్రయం.... ఆకాంక్ష... విద్యార్థుల అభివృద్ధీ... వారి బంగారు భవిష్యత్తూ!

ఆర్థికస్తోమతలేని కొందరు పేదవిద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తోన్న వీరి ఆశయం అభినందనీయం ! ఆచరణీయం !

**తుర్లపాటి లక్ష్మి,**
M.A.,M.Ed.,LL.B

"Speeches are like babies - easy to conceive but hard to deliver."

***-Pat O Malley***



Contd....